క్లుప్తంగా

మోదీ సభకు తరలిన బీజేపీ శ్రేణులు



జమ్మికుంట: మున్సిపల్ పరిధి, మండలంలోని గ్రామాల నుంచి వేములవాడలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రధాని మోదీ జన సభకు బీజేపీ శ్రేణులు తరలివెళ్లాయి. వారు మాట్లాడుతూ.. మోదీ దేశంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేస్తున్నాడని, దేశంలో మూడోసారి బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ గెలుపునకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగపూరి విక్రమ్, మూగల మొగిలి, పేద్దొజు రాజేశ్, ఎగ్గెటి శ్రీధర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నారి చికిత్స కోసం ఎల్‌వోసీ అందజేత



ఎల్‌వోసీ అందజేస్తున్న సలీం పాషా, నాయకులు

జమ్మికుంట: మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి 20వ వార్డుకు చెందిన విజయగిరి నాగార్జున కూతురు అనుశ్రీ కొంతకాలంగా ఎముకల సంబంధిత వ్యాధితో బాధపడుతోంది. హుజూరాబాద్ నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మన్ ఎండీ సలీం పాషా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ దృష్టికి తీసుకెళ్లగా.. సీఎం సహాయ నిధి నుంచి మొదటి విడతగా రూ.1.30లక్షల ఎల్‌వోసీ మంజూరు చేశారు. బుధవారం సలీం పాషా నిరుపేద కుటుంబానికి అందించారు. కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి రంజిత్‌రెడ్డి, మారుతీ రెడ్డి, బిసడి వంశీకృష్ణ, అరుకాల కార్తీక్, ఉమ్మడి సందీప్, ఫజిల్ రహమాన్, మనోజ్ రెడ్డి, సదానందం, హరీష్, శ్రీకాంత్, సిద్దు, ఇర్ఫాన్, శివ తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక



సభ్యులను అభినందిస్తున్న ఎమ్మెల్యే సత్యం

గంగాధర: మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు సత్యప్రసన్నరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మండల కమిటీని నియమించినట్లు మండల అధ్యక్షురాలు మంత్రిలత పేర్కొన్నారు. ఉపాధ్యక్షులుగా స్వప్న, గడ్డం జ్యోతి, ప్రధాన కార్యదర్శిగా వేముల శ్వేత, కార్యదర్శులుగా పెరుక రచన, పర్లపల్లి రమ్య, కోశాధికారిగా అమడగోని భారతి ఎన్నికయ్యారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అభినందించి పార్టీ కోసం పని చేయాలని సూచించారు.

కాంగ్రెస్‌లో చేరిక



రాజమల్లుగౌడ్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ప్రణవ్

జమ్మికుంట: మడిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ నేరేళ్ల రాజమల్లుగౌడ్ కాంగ్రెస్ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ ఆధ్వర్యంలో బుధవారం పార్టీలో చేరారు. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. నాయకులు మేకమల్ల అశోక్, ఎగ్గెటి సదానందం, కాయిత లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందకుంట: సిరిసేడు గ్రామంలో బీఆర్‌ఎస్ గ్రామ మాజీ సర్పంచ్ బుర్ర రమేశ్‌గౌడ్‌తో పాటు 200 మంది బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు బుధవారం కాంగ్రెస్ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో పార్టీలో చేరారు. మర్రివానిపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా.. వారికి ప్రణవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో ఏలేటి భూమిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, మర్రిగారు మల్లారెడ్డి, మర్రి రాజిరెడ్డి, రామ్‌రెడ్డి, ఏలేటి తిరుపతిరెడ్డి, కసుకుల సంజీవరెడ్డి, మర్రి రవీందర్‌రెడ్డి, న్యాల సంపత్, ఏలేటి శంకర్‌రెడ్డి, బైరి భిక్షపతి, రవీందర్‌రెడ్డి, భద్రారెడ్డి, యూత్ నాయకులు కడారి యశ్వంత్‌రెడ్డి, ఎడ్ల ప్రశాంత్‌రెడ్డి, న్యాలా అనిల్, రామ్‌శంకర్‌రెడ్డి, రాజారెడ్డి ఉన్నారు.

హుజూరాబాద్‌రూరల్: కాంగ్రెస్ పార్టీలో చేరే ప్రతి ఒక్కరికి సముచిత స్థానముంటుందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సింగాపూర్ గ్రామంలోని ఆయన నివాస గృహంలో వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ గంగాడి తిరుపతిరెడ్డితోపాటు పలువురు బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలి

- ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు కూరపాటి వెంకటనారాయణ



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

హుజూరాబాద్: రాబోయే ఎన్నికల్లో బీజేపీ లాంటి పార్టీని ఓడించి ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలని, సామాజిక న్యాయాన్ని సాధించుకోవాలని ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అన్నారు. బుధవారం హుజూరాబాద్‌లో ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలని కరపత్రాన్ని ఆవిష్కరించారు. అభివృద్ధి నిరోధక విధానాలు అమలు చేస్తున్న నరేంద్ర మోదీని గద్దె దించేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలన్నారు. జన గణన చేయడానికి బీసీ ప్రధానిగా చెప్పుకునే మోదీ ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రానికి బీజేపీ తీవ్ర అన్యాయం చేసిందని, ఒక్క విభజన హామీని నెరవేర్చలేదన్నారు. కాజీపేటలో ఏర్పాటు చేస్తామన్న కోచ్ ఫ్యాక్టరీని లాతూర్‌కు తరలించారని, మోదీ హయాంలో సంపన్నులే బాగుపడ్డారని, జీఎస్టీ పేరుతో పేద ప్రజలను వంచన చేసి కార్పొరేట్లకు దోచిపెట్టారని అన్నారు. దేశంలో 8లక్షల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నా.. వ్యవసాయాన్ని సంక్షోభం నుంచి కాపాడలేకపోయారని, స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం రైతులకు గిట్టుబాటు ధరలను ఇవ్వలేకపోయారన్నారు. జేఏసీ వైస్ చైర్మన్ డాక్టర్ సంగాని మల్లేశ్వర్, డాక్టర్ వంగాని సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలను సందర్శించిన ట్రైనీ కలెక్టర్



ఖాసీంపేటలో పనులు పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్ అజయ్

గన్నేరువరం: అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా గుండ్లపల్లి, చీమలకుంటపల్లె, ఖాసీంపేట, పారువెల్ల ప్రభుత్వ పాఠశాలలను బుధవారం ట్రైనీ కలెక్టర్(అసిస్టెంట్ కలెక్టర్) అజయ్‌యాదవ్ సందర్శించారు. పాఠశాలల్లో చేపట్టిన మౌలిక వసతులు, గదుల మరమ్మతు పనులను పరిశీలించారు. విద్యాసంవత్సరం ప్రారంభం లోగా పనులను పూర్తి చేయాలని సూచించారు. ఎంపీడీవో శంకర్, పంచాయతీ రాజ్ శాఖ ఏఈ స్నేహజ్యోతి, గ్రామ ప్రత్యేకాధికారి కిరణ్మయి, పంచాయతీ కార్యదర్శులు అనంద్, అశ్విని, అజయ్, వీవోలు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు



జమ్మికుంట: గజమాలతో సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

జమ్మికుంట: నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో బుధవారం మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి ఆధ్వర్యంలో గజమాల వేసి సన్మానించారు. దొంత రమేశ్, విజయ్‌కుమార్, బొంగోని వీరన్న, ఎలగందుల స్వరూపశ్రీహరి, దేశిని సదానందం తదితరులు పాల్గొన్నారు.

సైదాపూర్: మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలున్నారు.

ఇల్లందకుంట: సిరిసేడు గ్రామంలో కాంగ్రెస్ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇల్లందకుంటలో నాయకులు కేక్ కట్ చేశారు.

చొప్పదండి: చొప్పదండిలో మండల, పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. గుర్రం నీరజ, ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, ముద్దం తిరుపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్: కాంగ్రెస్ కార్యాలయంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. దొంత రమేశ్, దేశిని కోటి తదితరులు పాల్గొన్నారు.

గన్నేరువరం: గన్నేరువరంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. చిట్కూరి అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిగురుమామిడి: మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి మాట్లాడారు. గీకురు రవీందర్, చిటుమల్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు. ముదిమానిక్యం, చిన్నముల్కనూర్, ఇందుర్తి గ్రామాల్లో నిర్వహించారు.

మానకొండూర్‌రూరల్: మండల కేంద్రంలోని కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తలు కరీంనగర్ ఎంపీ అభ్యర్థి రాజేందర్‌రావును గెలిపించాలని ఉపాధి కూలీలను కోరారు. గుర్రం అశోక్‌గౌడ్ ఆధ్వర్యంలో పొన్నం జన్మదిన వేడుకలను నిర్వహించారు. గోశెట్టి సత్యం, సయ్యద్ సిరాజొద్దీన్ పాషా పాల్గొన్నారు.

శంకరపట్నం: మండల కేంద్రంలో మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. బసవయ్య, సంపత్, పద్మ, తిరుపతి, రాజిరెడ్డి, పాపిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

మానకొండూర్: చెంజర్ల, దేవంపల్లి, పలు గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. సాయిరి దేవయ్య, వరహాల చారి, బుర్ర లక్ష్మయ్య, కొండ్ర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రామడుగు: రామడుగులో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఎంపీపీ జవ్వాజీ హరీష్, బొమ్మరవేని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

పిల్లలు క్రీడాసక్తిని పెంచుకోవాలి



క్రీడాకారులకు పండ్లు పంపిణీ చేస్తున్న కళ్యాణిసింగ్

హుజూరాబాద్: పిల్లలు వేసవి క్రీడా శిక్షణ శిబిరాలతో తమలో ఉన్న క్రీడాసక్తిని పెంచుకోవాలని తెలంగాణ హాకీ అసోసియేషన్ కోశాధికారి, ఇండియా మహిళల హాకీ సలహాదారు కళ్యాణిసింగ్ అన్నారు. బుధవారం హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో హాకీ వేసవి శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. కోచింగ్‌ను పరిశీలించారు. పండ్లు పంపిణీ చేశారు. క్రీడలు బాలబాలికలకు అన్నివిధాలా ఉపయోగపడతాయన్నారు. జిల్లాలో హాకీ పట్ల పిల్లల్లో ఆసక్తి పెరగడం సంతోషకరమని, ఎంతోమంది హాకీ క్రీడాకారులు జిల్లాకు పేరు తెచ్చారని, మీరు కూడా మంచి శిక్షణ పొంది రాబోయే కాలంలో పేరు తేవాలని సూచించారు. హాకీ క్లబ్ జిల్లా కార్యదర్శి బండ శ్రీనివాస్, హుజూరాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, సామాజిక కార్యకర్త వర్ధినేని రవీందర్‌రావు, హుజూరాబాద్ హాకీ క్లబ్ ఉపాధ్యక్షుడు బూసారపు శంకర్, గనిశెట్టి ఉమామహేశ్వర్, రమేశ్, శ్రీనివాస్, వినయ్, వంశీ, బన్నీ రాజ్‌కుమార్, రోహన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి పొలంపల్లి బీఆర్‌ఎస్ నాయకులు



తిమ్మాపూర్: కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కవ్వంపల్లి సత్యనారాయణ

తిమ్మాపూర్: లోక్‌సభ ఎన్నికల వేళ బీఆర్‌ఎస్‌కు వరుస షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. పొలంపల్లి గ్రామంలో ఆ పార్టీ దాదాపు ఖాళీ అయింది. గ్రామంలోని బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎంపీటీసీ బండారి రమేశ్ ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో నాయకులు, కార్యకర్తలు ఖమ్మం తిరుపతి, దొబ్బల కుమార్, దొబ్బల అశోక్, దొబ్బల సురేష్, ఖమ్మం అశోక్, ఖమ్మం హరీష్, ఖమ్మం సంపత్, నెల్లి రవి తదితరులున్నారు. మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, జిల్లా కార్యదర్శి మామిడి అనిల్, డీసీసీ ఆఫీస్ ఇన్‌చార్జి గోపు మల్లారెడ్డి, యూత్ అధ్యక్షుడు చెన్నబోయిన రవి, గ్రామ అధ్యక్షుడు గుంటి మల్లేశం, సీనియర్ నాయకులు కనకం కొమురయ్య, ఆశిక్ పాషా, కనకం రాజేందర్, అంకూస్ దొబ్బల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మానకొండూర్: చెంజర్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు పడాల శంకరయ్య బుధవారం మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిరి దేవయ్య, మండల అధ్యక్షుడు కానిగంటి మల్లికార్జున్, మాజీ ఉప సర్పంచ్ తాళ్ల కుమార్, వంగల మధుసూదన్, ఎస్‌ఎల్ గౌడ్, సుధగోని తిరుపతి, బుర్ర రత్నాకర్, కొండ్ర సురేష్ పాల్గొన్నారు.

సైదాపూర్: గొడిశాల తాజా మాజీ సర్పంచ్ చింత లత బుధవారం హుస్నాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఇప్పటివరకు బీఆర్‌ఎస్ నుంచి ఆరుగురు మాజీ సర్పంచులు కాంగ్రెస్‌లో చేరారు. మాజీ సర్పంచ్ జున్నూతుల రాజేందర్, సీనియర్ నాయకులున్నారు.

శిశుగృహ శిశువు దత్తత

కరీంనగర్: స్థానిక శిశుగృహలో పెరుగుతున్న 4 నెలల శిశువును అధికారులు చెన్నైకి చెందిన దంపతులకు దత్తత ఇచ్చారు. బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ పమేలా సత్పతి చేతులమీదుగా శిశువును వారికి అప్పగించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత కోసం జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. డీడబ్ల్యూవో సరస్వతి, డీసీపీవో శాంత, సీడబ్ల్యూసీ మెంబర్ కలింగ శేఖర్ పాల్గొన్నారు.

ముగ్గురిపై కేసు

జమ్మికుంట: ఇంట్లోకి వచ్చి దాడి చేసిన ఘటనలో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు టౌన్ సీఐ రవి బుధవారం తెలిపారు. వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన తూర్పాటి ప్రభాకర్‌ను అదే గ్రామానికి చెందిన రేవెల్లి సారయ్య, వారి కుటుంబ సభ్యులు రేవెల్లి సమ్మయ్య, రేవెల్లి మేకయ్య మా అమ్మాయిని(మైనర్ బాలిక) తీసుకుపోయావని ఇంట్లోకి చొరబడి దాడికి పాల్పడ్డారు. బాధితుడి తండ్రి తూర్పాటి శంకర్ ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

కిడ్నాప్..

ఓ మైనర్ బాలికను కిడ్నాప్ చేయగా కేసు నమోదు చేసినట్లు బుధవారం టౌన్ సీఐ రవి తెలిపారు. వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలిక మంగళవారం బహిర్భూమికి బయటకు వెళ్లగా.. అదే గ్రామానికి చెందిన తూర్పాటి ప్రభాకర్ అనే యువకుడు కిడ్నాప్ చేసి తీసుకెళ్లాడని బాధితురాలి తండ్రి రేవెల్లి సారయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

మద్యం పట్టివేత

జమ్మికుంట: నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు సాగిస్తున్న ఓ బెల్టు షాపు నిర్వాహకుడిపై కేసు నమోదు చేసినట్లు టౌన్ సీఐ రవి బుధవారం రాత్రి తెలిపారు. వెంకటేశ్వరపల్లి గ్రామంలోని రామడుగు వెంకట్రావు అనే వ్యక్తి ఎన్నికల నిబంధనలు పాటించకుండా మద్యం అమ్మకాలు సాగిస్తున్నాడనే సమాచారం మేరకు సోదాలు నిర్వహించి రూ.1,890 విలువ గల మద్యాన్ని పట్టుకున్నారు. హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, హోంగార్డులు జలీల్, మనోహర్ పాల్గొన్నారు.

మానకొండూర్: మానకొండూర్ సర్పంచ్ పృథ్వీరాజ్ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉన్న మద్యం బాటిళ్లను పోలీసులు బుధవారం పట్టుకున్నారు. వీటి విలువ రూ.15వేల వరకుంటుందని సీఐ రాజ్‌కుమార్ తెలిపారు.

బీఆర్‌ఎస్ లీడర్లపై కేసు

హుజూరాబాద్: పట్టణంలోని ఓ క్లబ్లో బుధవారం రాత్రి విందు నిర్వహించిన బీఆర్‌ఎస్ లీడర్లపై కేసు నమోదైంది. విందును ఓ రాజకీయ పార్టీ ఇస్తున్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో.. వారు విందు జరిగే ప్రాంతానికి వచ్చి పరిశీలించారు. ఆ విందులో ఎవరెవరు పాల్గొన్నారు అనే విషయంపై ఆరా తీశారు. ఓ నాయకుడి కుమారుడి జన్మదినం సందర్భంగా పార్టీ జరిగిందని తెలిపారు. కాగా ఎన్నికల అధికారులు, ఎస్సై సాంబయ్యగౌడ్ పలువురిని ప్రశ్నించి వివరాలడిగి తెలుసుకున్నారు.

34వసారి రక్తదానం

చొప్పదండి: భూపాలపట్నంకు చెందిన సామాజిక కార్యకర్త గొల్లపల్లి నరేశ్ బుధవారం 34వసారి రక్తదానం చేశారు. హైదరాబాద్‌లో ఓపెన్ హార్ట్ సర్జరీ చేయాల్సిన రోగికి అత్యవసరంగా బి-నెగటివ్ రక్తం అవసరమని తెలపగా.. ప్రపంచ తలసేమియా దినోత్సవం పురస్కరించుకొని రక్తదానం చేశారు. ప్రతి మూడు నెలలకోసారి రక్తదానం చేస్తున్నట్లు నరేశ్ తెలిపారు.


దరఖాస్తుల ఆహ్వానం

హుజూరాబాద్‌రూరల్: సింగాపూర్ గ్రామంలోని వీఎస్‌ఆర్ డిగ్రీ కళాశాలలో బీఏ(జర్నలిజం), బీఎస్సీ(లైఫ్ సైన్స్), బీకాం(కంప్యూటర్) కోర్సుల్లో ప్రవేశానికి ఆసక్తి ఉన్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సొసైటీ సెక్రటరీ, మాజీ ఎమ్మెల్యే సతీశ్ బాబు, సెక్రటరీ ఇంద్రనీల్, ప్రిన్సిపాల్ వీవీఎస్ హనుమకుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు 8553219988 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

ప్రవచనాలు.. ప్రత్యేక పూజలు

కరీంనగర్ కల్చరల్: శాతవాహన యూనివర్సిటీ వద్ద గల పీవీఆర్ ఫంక్షన్ హాల్లో శ్రీమద్రామాయణ మహాక్రతువులో భాగంగా బుధవారం రాత్రి పండితుల ప్రవచనాలు, ప్రత్యేక పూజలు కొనసాగాయి. రామాయణం-ద్వయార్థ ప్రతిపాదకం అనే అంశంపై భద్రాద్రి దేవస్థానం స్థానాచార్యుడు కొమాండూరి ఇలైవిల్లి స్థలశాయి స్వామి ప్రవచనం చేశారు. పండితులు, భక్తులు హాజరయ్యారు.

వొడితల ప్రణవ్‌ను కలిసిన టీవైజేఎఫ్ సభ్యులు



ప్రణవ్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న టీవైజేఎఫ్ సభ్యులు

హుజూరాబాద్‌రూరల్: సింగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ నివాస గృహంలో తెలుగు యూత్ జర్నలిస్టు ఫెడరేషన్ కార్యవర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. తమ సమస్యలను వినతి పత్రం ద్వారా ప్రణవ్‌కు తెలపగా.. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యవర్గ సభ్యులు శేఖర్, బడుగు రవి, కుమార్, ప్రశాంత్, అశోక్, సతీష్, నవీన్ తదితరులున్నారు.

నిధులు తేని ఎంపీగా సంజయ్ ఎందుకు..

- బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్



జమ్మికుంట: మాట్లాడుతున్న వినోద్‌కుమార్

జమ్మికుంట: ప్రధాని మోదీ కాశీ(వారణాసి) గెలిచి, వేల కోట్ల అభివృద్ధి చేశాడని, దక్షిణ కాశీగా పిలువబడే వేములవాడకు ప్రధాని మోదీ వస్తే రూ.500కోట్ల నిధులు ఎంపీ బండి సంజయ్ అడగలేదని, బడి, గుడి కోసం నిధులు తేని ఎంపీగా బండి సంజయ్‌ని ఎందుకు గెలిపించాలని బీఆర్‌ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ ప్రశ్నించారు. బుధవారం జమ్మికుంట పట్టణంలోని గాంధీచౌక్ వద్ద ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కార్నర్ మీటింగ్ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వంలో ప్రధాని ఎవరున్నా.. ఈ ప్రాంత అభివృద్ధి కోసం తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. హుజూరాబాద్ అభివృద్ధికి ఎంపీగా వినోద్‌కుమార్, ఎమ్మెల్యేగా పాడి కౌశిక్‌రెడ్డి జోడెద్దుల్లా పని చేస్తామని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. కేసీఆర్ జమ్మికుంటకు రాకుండా కాంగ్రెస్, బీజేపీలు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి అడ్డుకున్నాయని ఆరోపించారు. ఎమ్మెల్సీ రమణ, నారాదాసు లక్ష్మణ్, గెల్లు శ్రీనివాస్, జెడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, బండ శ్రీనివాస్, తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం: పక్కనే ప్రధాని మోదీ ఉన్నా బండి సంజయ్ తెలంగాణ అభివృద్ధికి ఏమీ అడగలేదని బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్ ఆరోపించారు. మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కార్నర్ మీటింగ్ జరిగింది. బండి ఐదేళ్లలో ఐదు పైసల పని చేయలేదని విమర్శించారు. పార్లమెంట్‌లో గళమెత్తడానికి తనను ఆశీర్వదించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జీవీఆర్, ఎమ్మెల్సీ రమణ తదితరులు పాల్గొన్నారు.

మానకొండూర్: కరీంనగర్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ ప్రతిచోట మోదీ జపం చేస్తున్నారే తప్పా ఎక్కడా అభివృద్ధి నిధుల మంజూరు మాటెత్తడం లేదని బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్ ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కార్నర్ మీటింగ్ జరిగింది. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జీవీరావు, ఎమ్మెల్సీ రమణ, జెడ్పీటీసీ శేఖర్, నాయకుడు గడ్డం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందకుంట: వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని హుజూరాబాద్ శాసన సభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి కోరారు. చిన్నకోమిటిపల్లి, ఇల్లందకుంట గ్రామాల్లో పని చేస్తున్న ఉపాధిహామీ కూలీల వద్దకు వెళ్లి ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గంగాధర: కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని, రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో అభివృద్ధి చేసే బీఆర్‌ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్‌కే ఓటేయాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పిలుపునిచ్చారు. కాసారం గ్రామంలో బుధవారం ఉపాధిహామీ కూలీలతో కలిసి పని చేయడంతోపాటు ప్రచారం నిర్వహించారు. నాయకులు వేముల దామోదర్, శివశంకర్, గంగాధర్, మధుసూదన్, శ్రీనివాస్‌రెడ్డి, అనిల్ తదితరులున్నారు.

గన్నేరువరం: బీఆర్‌ఎస్ పార్టీతోనే పేదల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి సాధ్యమని మండల అధ్యక్షుడు గంప వెంకన్న అన్నారు. కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి వినోద్‌కుమార్‌కు మద్దతుగా బుధవారం గోపాల్‌పూర్, మైలారం, చాకలివానిపల్లె గ్రామాల్లో ఉపాధిహామీ పనులు జరుగుతున్న చెరువుల వద్ద ప్రచారం నిర్వహించారు. కూలీలకు మజ్జిగ, బిస్కెట్, వాటర్ ప్యాకెట్లు అందజేశారు. మాజీ సర్పంచులు చెన్నాల నగేష్, నక్క మల్లయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు బోయిని బాలయ్య, కాల్వ మోహన్, నూకల తిరుపతి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ నూకల చింటు, వరాల సతీష్, వరాల పర్శరాములు, మర్రి వెంకటమల్లుయాదవ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ మాట తప్పదు



మానకొండూర్: మాట్లాడుతున్న కవ్వంపల్లి సత్యనారాయణ

- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



గంగాధర: మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యం

మానకొండూర్: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని, అధికారం చేపట్టిన వంద రోజుల్లోనే ఐదు గ్యారంటీలు అమలు చేసి చరిత్ర సృష్టించామని, మరిన్ని హామీలు నెరవేర్చేలోపే లోక్‌సభ ఎన్నికలు వచ్చిపడ్డాయని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మానకొండూర్ మండలం ఈదులగట్టెపల్లి, లలితాపూర్, రంగపేట, దేవంపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెలిచాల రాజేందర్‌రావును గెలిపించాలని కోరారు. మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, మీస సత్యనారాయణ, సదయ్య, మర్రి ఓదెలు, రామిడి తిరుమల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వరహాల చారి, జీడీ శ్యాంసుందర్, ఆంజనేయులు, గసికంటి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

గంగాధర: కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పది సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజా సంక్షేమాన్ని విస్మరించాయని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం విమర్శించారు. కొండన్నపల్లి, కురిక్యాల, ఉప్పరమల్యాల, రంగరావుపల్లి, తాడిజర్రి, ఆచంపల్లి, గట్టుభూత్కూర్, హిమ్మత్‌నగర్ గ్రామాల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావుకు మద్దతుగా బుధవారం ప్రచారం నిర్వహించారు. నాయకులు వెలిచాల తిరుమల్‌రావు, పుల్కం నర్సయ్య, కంకణాల రాజగోపాల్‌రెడ్డి, పురమల్ల మనోహర్, నగేష్, రేండ్ల శ్రీనివాస్, రోమాల రమేశ్, తోట సంధ్య, మంత్రిలత, కర్ర విద్యాసాగర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిగురుమామిడి: దేశంలోని ప్రతి ఒక్కరూ డాక్టర్ బాబాసాహెబ్ రాసిన రాజ్యాంగాన్ని మతతత్వ పార్టీ బీజేపీ నుంచి కాపాడుకోవాల్సిన అవసరముందని హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కోఆర్డినేటర్ మేకల వీరన్నయాదవ్ అన్నారు. బుధవారం నాయకులతో కలిసి బొమ్మనపల్లి, రేకొండ, చిగురుమామిడి గ్రామాల్లో ఓటర్లను కలిసి మాట్లాడారు. వెలిచాల రాజేందర్‌రావును గెలిపించాలని కోరారు. జెడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ మాట్లాడుతూ.. రెండుసార్లు దేశానికి ప్రధాని అయిన మోదీ చేసిందేమి లేదన్నారు. జేఏసీ నాయకులు గంపల శ్రీనివాస్, ఫ్రాన్సిస్, తొందూరి ఎల్లయ్య, నోముల బాలయ్య, ఇల్లందుల లక్ష్మణ్, జక్కుల రమేశ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రామడుగు: వెలిచాల రాజేందర్‌రావుకు మద్దతుగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కోయ్యడ సృజన్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలో ఇంటింటా ప్రచారం చేశారు. మండల కార్యదర్శి గొడిశెల తిరుపతిగౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు మచ్చ రమేశ్, నాయకులు ఎగుర్ల మల్లేష్, కీర్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గంగాధర: కురుమ సంఘాల మద్దతు వెలిచాల రాజేందర్‌రావుకేనని చొప్పదండి నియోజకవర్గ కురుమ సంఘం అధ్యక్షుడు ఒగ్గు మల్లేశం తెలిపారు. గంగాధరలో బుధవారం విలేకర్లతో మాట్లాడారు. గంగాధర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎలుకపల్లి లచ్చయ్య, కురుమ సంఘం గౌరవాధ్యక్షుడు కడారి అయిలయ్య, ప్రధాన కార్యదర్శి కోరె గట్టయ్య, కడారి మల్లేశం, వల్లా మల్లిక్, దానే ఓదేలు, కృష్ణంరాజు పాల్గొన్నారు.

నష్ట పరిహారం అందించాలి



దెబ్బతిన్న పంటను పరిశీలిస్తున్న ఎంపీపీ చిలుక రవీందర్

చొప్పదండి: మండలంలో అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారమందించి ఆదుకోవాలని ఎంపీపీ చిలుక రవీందర్ కోరారు. గుమ్లాపూర్ గ్రామంలో బుధవారం ఆయన పంటలు నష్టపోయిన రైతులను పరామర్శించి పంటలను పరిశీలించారు. పంటల నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. వెల్మ రఘుపతిరెడ్డి, ఈరుగల మహేందర్, ముద్దం కుమార్, సందవేణి రాజమల్లు, పోచయ్య, ప్రవీణ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.